RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

నవంబర్ : 27 మంగళవారం సంపుటి : 27 సంచిక : 261



2లో

# కేదారేశ్వరుని సన్నిధి లో మునిసిపల్ చైర్మన్

## మహా కుంభాభిషేకంలో పాల్గొన్న మాజీ మంత్రి శిద్ధ



అగ్ని న్యూస్, ఒంగోలు: జిల్లా లోని పాముూరు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన మహా కుంభాభిషేక కార్యక్రమం,శత చండీ యాగం అంగరంగ వైభవంగా చూడ కన్నుల పండుగగా మూడు రోజులు పాటు జరిగినది. ఈ మహా కుంభాభిషేకంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు సోమవారం పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు రాఘవరావుకి తీర్థ ప్రసాదాలు, వేద ఆశీర్వచనం, శేషవస్త్రాన్ని అందజేశారు. 2లో

## కేదారేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన

# ఎమ్మెల్యే దంపతులు



2లో

## బూత్ కమిటీ సభ్యులతో సమావేశమైన

# మాజీ ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండలంలోని తర్లుపాడు, మీర్జాపేట, నాగేళ్లముడిపి పంచాయతీ లలో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి కందుల నారాయణ రెడ్డి సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా బూత్ కమిటీ సభ్యులతో సమావేశమై భవిష్యత్తు గ్యారెంటీ, బాట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని, వారంలోపు నియోజకవర్గంలోని ప్రతి బూత్ లో భవిష్యత్తు గ్యారంటీ బాట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని 2లో

# డామిట్ కథ అడ్డం తిరిగింది...!

- సెలవులు ఉపసంహరంచుకున్న పంచాయతీ సెక్రెటరీలు




2లో

## కేదారేశ్వరుని సన్నిధి లో మునిసిపల్ చైర్మన్

అగ్ని న్యూస్, తర్లుపాడు: మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం కేతగుడిపి గ్రామంలో కొలువైన శ్రీ గంగా పార్వతీ సమేత కేదారేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, ఆయన సతీమణి లీలావతి లు స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు.

## కేదారేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు

అగ్ని న్యూస్, తర్లుపాడు: మండలంలోని కేతగుడిపి గ్రామంలో కొలువైన శ్రీగంగా సమేత కేదారేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక పౌర్ణమి ని పురస్కరించుకొని మార్కాపురం శాసనసభ్యులు కె.పి నాగార్జునరెడ్డి వారి సతీమణి కల్పన వారి కుమార్తె భావన రెడ్డి లు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి, భక్తులు కార్తీకమాసం లో ఈశ్వరునికి పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తూ, మంచి ఆరోగ్యం ఇవ్వాలని కోరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లోకేతగుడిపి సర్పంచ్ పెద్ద మస్తాన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహా కుంభాభిషేకంలో పాల్గొన్న మాజీ మంత్రి శిద్ద

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ చైర్మన్ ఏల్చూరి బాల కొండలరావు, రాఘవరావుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యమీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, దర్శి మస్తానావు, సేగు కృష్ణయ్య, విశ్వనాధుని సత్యనారాయణ, దర్శి సత్యనారాయణ, మంచికంటి సుబ్బారావు, గోస్ట్ రామారావు, మునగనూరి సుబ్బారావు, పందిటి చందు టీం, దేవస్థాన కమిటీ వారు పాల్గొన్నారు.

## బూత్ కమిటీ సభ్యులతో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే కందుల

బూత్ కమిటీ కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులు తెలుగుదేశం నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మండల టీడీపీ అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి,క్లస్టర్ ఇంచార్జీ కుందురు కాసిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు నరసింహ,తర్లుపాడు గ్రామ అధ్యక్షులు గౌతుకట్ల సుబ్బయ్య,తర్లుపాడు బూత్ కమిటీ కన్వీనర్ షైక్, ఖాసింవలి టిడిపి నాయకులు కుందురు చిన్న కాసిరెడ్డి,పెసల కృష్ణ, బుడ్డయ్య, శాంతయ్య ఆయా బూత్ కమిటీ సభ్యులు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షునిగా చెక్క మాలకొండ నరసింహారావు





అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలోని గుండికనది తీరమున వెలసిన శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి అధ్యక్షుడు గా పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త చెక్క మాలకొండ నరసింహారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈయన 2003 నుండి నేటి వరకు అధ్యక్షునిగా ఉన్నారు. ఈయన దేవస్థానం అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ దేవస్థానాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. చక్కా మాలకొండ నరసింహారావు ఆధ్వర్యంలో దాతల సహకారంతో నూతనంగా దేవస్థానం పక్కన కళ్యాణ మండపాన్ని నిర్మించటంలో ఎంతగానో కృషి చేశారు.గౌరవాధ్యక్షులుగా ఆర్కేజె నరసింహం, కార్యదర్శిగా ఊటుకూరి రామకృష్ణ, కోశాధికారిగా పాదర్తి శ్రీనివాసులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# డామిట్ కథ అడ్డం తిరిగింది...!

అగ్నిన్యూస్, పెద్దారవీడు:మండల పంచాయతీ సెక్రెటరీ లు మూకుమ్మడిగా నెల రోజులుపాటు సెలవు పెట్టారు.ఇంతకూ ఇంతమంది ఎందుకు సెలవు పెట్టాల్సి వచ్చింది అంటే,,ప్రభుత్వం పని ఎక్కువ చేపిస్తున్నదని అట.పంచాయతీ కార్యదర్శుల వాలకం చూసి మండల ప్రజలు ఆశ్చర్యము వ్యక్తపరిచారు.పని ఎక్కువ చేపిస్తున్నారని సెలవు ప్రకటించడంఉన్నతాధికారులను కూడా ఆశ్చర్యానికి లోను చేసింది.ఎక్కడైనా ఎంపీడీవో మమ్మల్ని వ్యక్తిగతంగా ఇబ్బంది పెడుతున్నారని లేదా అవినీతికి పాల్పడుతున్నారని,మేము ఆయన దగ్గర పని చేయలేము అని సెలవు ప్రకటిస్తారు. కానీ పెద్దారవీడు మండలంలో విచిత్రంగాపని ఒత్తిడి ఎక్కువైందని సెలవు ప్రకటించడంపై అందరూ ఆశ్చర్యానికి లోనయ్యారు..మంత్రి దగ్గరికి,మండల నాయకుల దగ్గరికి వెళ్లి ఇదే విషయాన్ని చెప్పడంతో వారు ఆశ్చర్యానికి లోనయ్యారు.విషయానికొస్తే మండల అభివృద్ధి కార్యాలయంలో పని చేస్తున్న 15 మంది పంచాయతీ కార్యదర్శులు తమకు అనారోగ్యం కారణంగా 30 రోజుల పాటు సెలవులు మంజూరు చేయాలంటూ శనివారం ఎంపీడీఓ కార్యాలయంలోని సిబ్బందికి మూకుమ్మడిగా అర్జీలను అందజేశారు. దీనిపై స్పందించిన ఎంపీడీఓ రాజ్ కుమార్ సోమవారం పంచాయతీ కార్యదర్శులతో తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.విధుల్లో ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, సమన్వయంతో పని చేసుకోవాలని సూచించారు. అయినా వ్యవహారం కొలిక్కి రాకపోవడంతో, ఆయన విషయం సబ్ కలెక్టర్ సేదు మాధవన్ కు వివరించారు. సబ్ కలెక్టర్ పంచాయతీ కార్యదర్శుల వ్యవహార శైలి పై తీవ్రస్థాయిలో అసహనంవ్యక్తం చేయడం గమనార్హం.దీంతో సెలవులు కోరుతూ ఇచ్చిన అర్జీలను ఉపసంహరించుకున్నట్లు పంచాయతీ కార్యదర్శులు తెలిపారు.మొత్తానికి పంచాయతీ కార్యదర్శుల ఎపిసోడ్ చూస్తే.. డామిట్ కథ అడ్డం తిరిగింది అని చెప్పక తప్పదు..!

## సుంకేసులలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



అగ్ని న్యూస్, పెద్దారవీడు: పెద్దారవీడు మండలం సుంకేసుల గ్రామం లోని గుంటిగంగ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా భీమవరం బ్రదర్స్ నోములు ఘనంగా నిర్వహించారు. శివాలయంలో శివునికి అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీకమాసం.. ఇందులో ముఖ్యమైన పౌర్ణమి, అందులోనూ సోమవారం కావడంతో తెలుగు రాష్ట్రాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తుల శివనామ స్మరణతో ఆలయాలు మారు మోగుతున్నాయి. సోమవారం తెల్లవారుజామున నుంచే భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కార్తీక పౌర్ణమి దీపాలను భక్తులు వెలిగించారు. రామస్వామి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

## సచివాలయంలో ఖాళీ కుర్చీల దర్శనం




అగ్ని న్యూస్, గిద్దలూరు: నగర పంచాయతీ పరిధి కొంగల వీడు రోడ్డు సచివాలయంలో సోమవారం ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. వ య్యగురు సిబ్బంది అనగా ఒక మహిళా సంరక్షకురాలు, ఒక ఆరోగ్య సంరక్షకురాలు, మరొక సిబ్బంది మాత్రమే అందుబాటులో ఉన్నారు. మిగిలిన సిబ్బంది గురించి అడగగా కొంతమంది సెలవులో ఉన్నారు మరి కొంతమంది ఫీల్డ్ వర్క్ లో ఉన్నారని సమాధానం చెప్పారు. ఈ విధంగా ప్రజలు పనుల కోసం సచివాలయంకు వచ్చినప్పుడు సిబ్బంది లేకపోవడంతో ఆసహనంతో వెనుదిరుగుతున్నారు. ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజలు వేడుకుంటున్నారు.




అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు పట్టణంలోని నల్లబండ సచివాలయం ప్రహరీ గోడ వద్ద ఉన్న పార్కింగ్ స్థలాన్ని ఆక్రమించుకొని కొందరు అక్రమంగా బంకును ఏర్పాటు చేశారు. అది తెలుసుకొని నగర పంచాయతీ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని ఆ అక్రమ బంకును వెంటనే తొలగించారు. ఈ సంఘటన పట్ల గిద్దలూరు ప్రజలు, అధికారుల చర్యను అభినందించారు.

## అండర్ లెవెల్ బ్రిడ్జి కింద వర్షపు నీరు



- బురదలో కూరుకుపోయిన వాహనాలు
- సి సి రోడ్డు వేయాలంటున్న ప్రయాణికులు

అగ్ని న్యూస్, గిద్దలూరు: రాచర్ల మండలం సోమిదేవిపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే అండర్ లెవెల్ బ్రిడ్జి కింద రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు బ్రిడ్జి కింద వర్షం నీరు నిలిచి బురదలో వాహనాలు కూరుకుపోయాయి. అయితే రైల్వే అధికారులు ఇంజన్లతో నీరు మాత్రమే తోడించారు. సంగపేట,గుడిమెట్ట,సత్యవోలు బ్రిడ్జిల కింద సిమెంట్ రహదారి ఏర్పాటు చేసిన రైల్వే అధికారులు ఈ బ్రిడ్జి కింద ఏర్పాటు చేయకపోవడంతో ట్రాక్టర్లు,ఆటోలు,వాహనాలు బురదలో కూరుకు సోమవారం పోతున్నాయి. సిద్ది భైరవేశ్వర ఆలయం వద్ద కార్తిక పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ ఆలయానికి వచ్చే వందలాది మంది భక్తులు సోమిదేవిపల్లి, సంగపేట, శీలం వెంకట రెడ్డిపల్లి, పాలకవీడు, ఓబులరెడ్డిపల్లి,అనుములవీడు, రాచర్ల వైపు నుంచి వచ్చే ప్రజలు ఈ బ్రిడ్జి కింద నుండే వెళ్తారు. అధికారులు స్పందించి సీసీ రహదారి ఏర్పాటు చేయాలని, అంతే కాకుండా అధికారులు ఈ అండర్ బ్రిడ్జి ని పరిశీలించి భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని భక్తులు, ప్రయాణికులు కోరుతున్నారు.

## భైరవకోనలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి శిద్దా



అగ్ని న్యూస్,ఒంగోలు: ప్రకాశం జిల్లా లోని ప్రముఖ శైవ క్షేత్రం భైరవకోన లో కార్తీక పౌర్ణమి సందర్భంగా మాజీ మంత్రివర్యులు శిద్దా రాఘవరావు, నగరేశ్వరుని, కాలభైరవుడిని, త్రిముఖ దుర్గాదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు కోనేరును సందర్శించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు, వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నారాయణరెడ్డి, ఆలయ చైర్మన్, చక్కా కేశవ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# విశ్రాంత హెచ్ఎం పసుపుల శ్రీరాములు మృతి



అగ్ని న్యూస్, మార్కాపురం: విశ్రాంత హెచ్ఎం పసుపుల శ్రీరాములు సోమవారం గుండెపోటుతో హఠన్మరణం చెందారు. ఉద్యోగం విరమణ తర్వాత వీరు హైదరాబాద్ ఐడిఎ బొల్లారం లో స్వంత ఇంటిని నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు తన సోదరి నివాసం వద్దకు వచ్చి పలకరించి, ఉన్నఫలంగా ఒక్కసారి గుండేపోటుకు గురయ్యారని , సమీపంలోని హాస్పిటల్ కు చేర్చినప్పటికీ అప్పటికే తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు తెలిపారని కుటుంబీకులు తెలిపారు. మార్కాపురం బాలుర ఉన్నత పాఠశాల లో గణిత ఉపాధ్యాయులుగా పసుపుల శ్రీరాములు పనిచేసి, స్థానికంగా సుపరిచితులు. 2012లో తర్లుపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా , ఇన్చార్జి యం.ఇ.వో గా పని చేసి పదవీ విరమణ పొందారు.ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దారు. అమెరికా లో ఉన్న కూతురు బుధవారం ఉదయంకు హైదరాబాద్ చేరుకొగానే అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని పలువురు సన్నిహితులు ఆకాంక్షించారు.

# భూ ఆక్రమణ దారులను హెచ్చరించిన అధికారులు



అగ్ని న్యూస్,పొదిలి:

భూ ఆక్రమణలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. పొదిలి వక్ఫ్ బోర్డ్ భూములు ఆక్రమణ గురించి తరచు మీడియాలో రావడం... సోమవారం మాజీ వార్డ్ మెంబర్ బాషా నిరసన దీక్షకు ప్రయత్నంచి వెను దిరగడం ఈ సంఘటనల నేపథ్యంలో తహశీల్దార్ అశోక్ రెడ్డి, ఎస్ఐ సైదులు సంయుక్త ప్రకటన చేశారు. వక్ఫ్ బోర్డ్ స్థలాల్లో ప్రస్తుతం 144 సెక్షన్ అమలులో ఉందని ఎవ్వరైనా భూములు ఆక్రమించడానికి ప్రయత్నం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వక్ఫ్ బోర్డ్భూముల విషయమై హైకోర్టు వ్యాజ్యం జరుగుతుందని చివరి తీర్పు రావాల్సి ఉందని కాబట్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ భూములు ఆక్రమించడానికి ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తీసుకంటామని హెచ్చరించారు.వక్ఫ్ బోర్డు కు సంబంధించిన కమిటీ ఉంటుందని దీనిలో ఉన్నతాధికారులు, సభ్యులు గా ఉంటారని ఆ కమిటీ తీసుకునే నిర్ణయాలు అమలు చేస్తామని వారు తెలిపారు.

# మునీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

అగ్ని న్యూస్, మార్కాపురం :మైండ్ తిప్పాయపాలెం గ్రామ సమీపంలోని శ్రీ పార్వతీ దేవి అమ్మ వారు , నాగమయ్య స్వామి, శ్రీ శ్రీ శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు కొలువై ఉన్న శ్రీశ్రీ శ్రీ మునీశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి రోజున వేలాదిమంది భక్తులు పాల్గొని పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.ప్రతి సోమవారం ఇక్కడ పూజలు చేస్తారు అని ఆలయ పూజారి నారాయణస్వామి తెలిపారు.ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం జరుగుతుందనీ ప్రతి సోమవారం రాత్రి తొమ్మిది గంటల నుండి తెల్లవారుజామున నాలుగున్నర వరకు భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్తీక మాసం సందర్భంగా దయం అల్పాహారం,మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం, అన్నదానం జరుగుతుందనీ ప్రతి నెలలో పౌర్ణమి నాడు గిరి ప్రదక్షిణఅనే కార్యక్రమం జరుగుతుందనీ పేర్కొన్నారు.






# కన్నుల పండువగా కార్తీక పౌర్ణమి వేడుకలు



అగ్ని న్యూస్, మార్కాపురం:

కార్తీక పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి ఆలయం లో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జ్వాలాతోరణం, కోటి దీపార్చన నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ పెనుగొండ వాలిచర్ల కేశవరావు,ఈఓ ఈదుల చెన్నకేశవరెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం నుంచి అభిషేకములు, రాత్రి కల్యాణము నిర్వహించారు. కార్యక్రమం లో ధర్మకర్తలు శేషగిరి, చెన్నకేశవులు, కొసనాల శీను,లక్ష్మీకాంతం, రామలక్ష్మి,రామలక్క, దేవస్థానం సిబ్బంది శ్రీధర్ రెడ్డి, వాసు,కొండా శీను పాల్గొన్నారు.అర్చకులు వరుణ్ తేజ, వేలూరి ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి సతీమణి సుబ్బమ్మ,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కాగా పౌర్ణమి సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. భద్రత ఏర్పాట్లు ఎస్ఐ కోటేశ్వరరావు, సిబ్బంది తో కలిసి పర్యవేక్షించారు.







ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


Cell:9052053003
RR MAN POWERS
Your Success is Our Motivation
R R MAN POWER SERVICES
: Our Services :
Security,Bouncers,House Keeping Service,
Garden Work Service,office Boys Service.
Door No .1-0,
Markapur Court Center, 4th Class Employees Complex,
MARKAPUR ,Prakasam Dist, Andhra pradesh,
aravind@rrmanpowers.com
info@rrmanpowers.com
www.rrmanpowers.com


ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా
ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం
THE EDGE IN KNOWLEDGE
KITS
A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur
A.KRISHNA CHAITANYA
Sec & Correspondent
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI
B.TECH
CSE - 180
ECE - 90
AI&ML - 60
Artificial Intelligence & Machine Learning
CSE-AI - 60
Artificial Intelligence
Civil - 30
M.TECH
VLSI & EMBEDDED SYSTEMS - 18
MBA - 60
100% PLACEMENTS
EAPCET/ECET CODE
KCIT
MBA/ICET CODE
KCIM
Only Institution with NAAC ACCREDITATION in Western Prakasam
మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999
KITS
KITS


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS
MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE
SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS
INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET WE FOLLOW
STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appointed Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org